— జంక్షన్ దగ్గర ఆపండి...'

స్కూటర్ ఆపాడు.

'థాంక్స్!'.. వయ్యారంగా ఆమె కొద్ది అడుగులు వేసి మాయమైంది.

తన కళ్ళను తానే నమ్మలేక భయంతో నిశ్చేష్టుడై పొయ్యాడు రవూఫ్. మర్నాడు ఉదయం తన మిత్రులకు, తోటి వర్కర్లకు రాత్రి అనుభవాన్ని చెప్పాడు కానీ ఎవరూ నమ్మలేదు. ఈ సంఘటన జరిగిన నాలుగు రోజులకు హై ఫీవర్‌తో మరణించాడు రవూఫ్.

ఖచ్చితంగా ఒక సంవత్సరం తరువాత...

జూలై 17వ తేదీ అర్ధరాత్రి సమయం...

కస్టమ్స్ డిపార్టుమెంటుకు చెందిన ఒక సీనియర్ పోలీసాఫీసర్ పార్టీనుండి తిరిగొస్తున్నాడు. నీలం రంగు చీర కట్టుకున్న ఒక యువతి కారాపమంటూ చేత్తో సైగచేసింది. కారు ఆమె సమీపంలో ఆపాడు. చుట్టూ నిర్జనంగా ఉంది. ఆమె తప్ప మరెవ్వరూ లేరు.

"ఎక్స్క్యూజ్‌మీ సర్!... నేనొక ప్రమాదంలో గాయపడ్డాను. దయచేసి నన్ను ఇంటికి చేరుస్తారా?

ఆ అమ్మాయి మెడమీద చేతుమీద ఉన్న గాయాలనుండి ఇంకా రక్తం స్రవిస్తూనే ఉంది.

"చూడండి మిస్!... ఈ పరిస్థితిలో మీరు ఇంటికి వెళితే ప్రాణాపాయం కలగవచ్చు. అందుకే ముందు మనం హాస్పటల్ కెళదాం. అక్కడి నుండి మీ ఇంటికి చేరుస్తాను..."

"నోసర్!... ఇప్పుడు నేను హాస్పటల్‌కు రాలేను... నన్ను త్వరగా మా ఇంటి దగ్గర దింపితే మా ఫామిలీ డాక్టరును పిలిపించుకుంటాను..." ఆ అమ్మాయి పట్టుబట్టడంతో కారును ఆమె చెప్పిన బంగళా ముందు ఆపాడు. ఆశ్చర్యంగా ఆమె కొన్ని అడుగులు వేసి మాయమైంది. ఇది జరిగిన మూడు రోజులకు అతడు ఓపి యం స్మగ్లర్‌తో పోరాటంలో మరణించాడు.

టైము, తేది తప్పకుండ సంభవించిన ఈ మరణాలతో కరాచీ నగరం అల్లకల్లోలం అయింది. పోలీసుల పరిశోధనలతో ఈ మరణాల వెనక ఉన్న మిస్టరీ కూడ బయట పడింది. 'తాహిరా' ఒక అసమాన సౌందర్యరాశి. ఆమెను సొంతం చేసుకోటానికి ఇండస్ట్రియలిస్టు ఉస్మాన్ ప్లాన్ వేసాడు. తన మిత్రుడైన పోలీసు ఆఫీసర్ మెకానిక్ రవూఫ్ సాయంతో కారు బ్రేకులు తీయించాడు. ఈ ప్రమాదంలో సోదరుడు మరణించి 'తాహిరా' ఒంటరిదై ఉస్మాన్ వల్లో పడుతుందని కుట్రదారులు భావించారు.

అయితే దురదృష్టవశాత్తు 'తాహిరా' కూడా మరణించింది. ఆమె ఆత్మ తన మృతికి కారకులైన వారి మీద పగ తీర్చుకున్నది. ప్రతి సంవత్సరం ఆమె ఆత్మ జూలై 17వ తేదీ అర్ధరాత్రి ఎవరో ఒకరి కంట పడుతూనే ఉంది. ఆ దురదృష్టవంతుడు త్వరలోనే అకాల మరణం పొందుతున్నాడు...

---

## తగిన శాస్తి



రాధికా హోటల్‌లో టీ తాగి బిల్ తీసుకుని కౌంటర్ వద్దకు వచ్చాడు రమణరావు. కౌంటర్ మీద బిల్ పెట్టి ఒక రూపాయి నోటు తీసి కౌంటర్‌లో కూర్చున్న సన్యాసి రావుకి ఇచ్చాడు. సన్యాసిరావు అది పుచ్చుకుని రమణరావు చేతిలో అగ్గిపెట్టె పెట్టాడు. రమణరావు అది చూసి ఆశ్చర్యపోయి — ఏమండీ! నేను టీ తాగి బిల్ పే చేశాను. నాకు అగ్గిపెట్టె కావాలని అడగలేదే. మరి మీరు దేనికి ఇచ్చినట్లు? అని అడిగాడు. దానికి సన్యాసిరావు నవ్వుతూ మీరు అడగకపోయినా మేమిచ్చాం ఎందుకంటే టీ. 75 పైసలే ఇరవై ఐదు పైసలు చిల్లర లేదు కనుక పావలా విలువ చేసే అగ్గిపెట్టె ఇచ్చాను. పనిపెట్టుకోండి అని న్నాడు సన్యాసిరావు. రమణరావు సైలెంట్‌గా వెళ్ళిపోయాడు.

అప్పుడు సన్యాసిరావు ప్రక్కనే కూర్చున్న కొడుకుని పిలిచి ఒరేయ్ కుమార్ చూసావా నా తెలివి? అని అడిగాడు. ఇందులో తెలివి ఏముంది నాన్నా పావలా విలువ చేసే అగ్గిపెట్టె ఇచ్చావ్ అంతేగా? అన్నాడు కుమార్. ఓరి పిచ్చి వెధవా అంటూ క్యాష్ బాక్స్ లాగి ఇదిగో ఇందులో చూడు అనగానే కుమార్ అందులోకి చూసి ఆశ్చర్యపోయాడు. అందులో చాలా చిల్లర ఉంది. ఇది ఏమిటి నాన్నా చిల్లర చాలా ఉందిగా, మరి అగ్గిపెట్టె ఎందుకు ఇస్తున్నావు అని అడిగాడు కుమార్. అక్కడే ఉందిరా కిటుకు ఇపుడు ఈ చిల్లరంతా పోగుచేసి కమీషన్‌కి చిల్లర అమ్ముకోవడం ఒక లాభం. ఇరవై పైసల బదులు చేచిచ్చే అగ్గిపెట్టెలు, అలా అగ్గిపెట్టెలు అమ్మితే వచ్చే లాభం రెండవది ఇంకో విషయం చెబితే ఆశ్చర్యపోతావ్. ఆ అగ్గిపెట్టె దర ఇరవై పైసలు అంటే అందులో కూడా లాభమేగా. ఒక చర్య వెనుక ఎన్ని లాభాలో ఇదంతా నీకు ఎందుకు చెబుతున్నాను అంటే నా తర్వాత నీవే కౌంటర్‌లో కూర్చుంటావు. కాబట్టి జాగ్రత్తగా నా ట్రిక్కులన్నీ వంటపట్టించుకో అని రహస్యంగా చెప్పాడు. సన్యాసిరావు కొడుక్కి... ఆ మరుసటి రోజే రమణరావు టీ తాగి బిల్ పే చేయడానికి కౌంటరు వద్దకు వచ్చి బిల్ ఎంత అని అడిగాడు? 75 పైసలు నవ్వుతూ కొడుకు వంక చూస్తు చెప్పాడు సన్యాసిరావు. కుమార్ కూడా ఆనందంగా ఉన్నాడు,. రమణరావు జేబు లోంచి మూడు అగ్గిపెట్టెలు తీసి ఒక అగ్గిపెట్టె పావలా. అంటే మూడు కలిపితే డెబ్బై అయిదు పైసలు. సరిపోయిందిగా వస్తా అంటూ వెళ్లిపోయాడు. సన్యాసిరావు నోరలా తెరచి చూస్తుండిపోయాడు. పక్కనే కుమార్ తండ్రి వంక చూస్తు పకపక నవ్వసాగాడు

— ఎన్. శ్రీనివాస్ జ్యోతి.